# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

ఆదివారం | 10 డిసెంబర్ 2023 | పేజీలు 8


## "రాష్ట్రానికి మరిన్ని 'శ్రీసిటీ' లాంటి అంతర్జాతీయ పారిశ్రామిక వాడలు కావాలి"

**- ఏపీ ప్రెస్ అకాడమి ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు**



**శ్రీసిటీ,మేజర్ న్యూస్:** శ్రీసిటీ అభివృద్ధి పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,"ఈ మెగా ఇండస్ట్రీల్ పార్క్ ద్వారా రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కొత్తపుంతలు తొక్కుతుందని", రాష్ట్ర ప్రెస్ అకాడమి ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కొనియాడారు.ఇంతటి బృహత్తర పారిశ్రామిక వాడను తీర్చదిద్ది,సమర్ధవంతంగా నిర్వహిస్తున్న మేనేజింగ్ డైరక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సేవలను ఆయన ప్రశంసించారు.వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించిన రవీంద్ర దేశ సేవలో తరిస్తున్నట్లు తాము భావిస్తున్నామన్నారు.ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యానికి అనుగుణంగా పలు పరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్న సంగతిని ఆయన గుర్తు చేశారు.శనివారం శ్రీసిటీని సందర్శించిన కొమ్మినేని, 28 దేశాలకు చెందిన 210 పరిశ్రమలు ...2లో...

## శ్రీవారి సుప్రభాత సేవలో ఆర్.జే.డి అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, కుమారుడు తేజస్వీ యాదవ్, బీహార్ డెప్యూటీ సీఎం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని ఆర్.జే.డి అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ దర్శించుకున్నారు. ఇవాళ వేకువ జామున స్వామి వారి సుప్రభాత సేవలో ఆర్.జె.డి లాలూ ప్రసాద్ యాదవ్, ...2లో...

# లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం



కక్షిదారుల మధ్య రాజీ కుదిర్చి వారికి సంబంధిత పత్రాలను అందిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సత్వర స్వచ్ఛత న్యాయం జాతీయ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చునని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ. భీమారావ్ పేర్కొన్నారు. శనివారం ఏస్టేట్ లో గల జిల్లా కోర్టు నందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్,మూడవ అదనపు జిల్లా జడ్జి శ్రీదేవి,బార్ అధ్యక్షులు రాజేంద్ర రెడ్డిలతో కలసి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర స్వచ్ఛత న్యాయం,సమాన న్యాయం, ఉచితంగా న్యాయం పొందవచ్చునని కక్షదారులు అందరు ఉపయోగించుకోవలన్నారు. లోక్ అదాలత్ లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల కక్ష దారుల కోర్టుల చుట్టూ తిరిగే అవసరము ఉండదని, సమయం,డబ్బు ఆధావుతుందని కక్షదారులు స్నేహ పూర్వకంగా లోక్ అదాలత్ లో కేసులు రాజీ చేసుకోవచ్చునని తెలిపారు.జాతీయ లోక్ అదాలత్‌లో చెక్ బౌన్స్, మనీ రికవరీ సూట్లు, బ్యాంకు రుణాలు, బీమా, చిట్ ఫండ్, కుటుంబ తగాదాలు,కార్మిక వివాదాలు, ఇతర సివిల్ ,క్రిమినల్, కాంపౌండబుల్ ప్రీ-లిటిగేషన్ కేసులు రాజిచేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్ మాట్లాడుతూ కేసుల కు సంబంధించి కోర్టుకు ప్రత్యక్షంగా హాజరు కాలేని వారికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైయే అవకాశం సుప్రీంకోర్టు కక్షదారులకు కల్పించిందని ఈ అవకాశాన్ని కక్షలదారులు ...2లో...

## ఈనెల 11 నుంచి వైకాపా, టిడిపి పోటాపోటీ ప్రచారం

4లో

**- పనపాకం నుంచి ప్రచారాన్ని ప్రారంభిస్తున్న తుడా ఛైర్మన్**

**- చంద్రగిరి పట్టణము నుంచి టిడిపి ప్రచారం**

## ఎస్వీ ఆర్ట్స్ కళాశాలకు
# అటానమస్ హెూదా

**- పదేళ్లపాటు హెూదా కల్పించిన యుజిసి**

**- అధికారులు, అధ్యాపక బృందాన్ని అభినందించిన టీటీడీ ఛైర్మన్ భూమన, ఈవో ధర్మారెడ్డి**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీవేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ 10 సంవత్సరాల పాటు అటానమస్ (స్వయంప్రతిపత్తి) హెూదా మంజూరు చేసింది. తద్వారా కళాశాల అభివృద్ధి కి స్వతహాగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కలుగుతుంది. విద్యావిధానం, పరీక్షల నిర్వహణ, పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా సిలబస్ లో మార్పులు చేసుకోవడానికి వీలవుతుంది. దీంతోపాటు సామాజిక సేవా దృక్పథంతో విద్యా బోధన, ఆధునిక సాంకేతికత ఆధారంగా కోర్సుల నిర్వహణ, మెమరీ బేస్డ్ విద్యావిధానం ఏర్పాటుకు వెసులుబాటు కలుగుతుంది. ప్రాంగణ ఎంపికలకు ప్రపంచ స్థాయి సంస్థలు ముందుకు వస్తాయి. రాయలసీమ జిల్లాలకు చెందిన నిరుపేద పిల్లల విద్యా అవసరాలను తీర్చడానికి తిరుపతిలో కళాశాల ఏర్పాటు చేయాలని అప్పటి టీటీడీ బోర్డు ఛైర్మన్ దివాన్ బహద్దూర్ వి.రఘునాథరెడ్డి 1943 ఆగస్టులో ప్రతిపాదించారు. ఈ మేరకు 1945లో 80 మంది విద్యార్థులతో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రారంభమైంది. ప్రస్తుతం 2,735 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 2022 సెప్టెంబర్ 13న కళాశాల న్యాక్ ఎ ప్లస్ గుర్తింపు పొందింది. క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఐఎస్ఓ 9001:2015, ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఐ ఎస్ ఓ 14001:2015, ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఐఎస్ఓ 50001:2011)తో సహా వివిధ రంగాలలో కళాశాల ఐఎస్ఓ ధృవీకరణ పొందింది.కళాశాలలో ఆర్మీ వింగ్, ఎయిర్ వింగ్, రెజిమెంట్, రెండు ఎన్ఎస్ఎస్ యూనిట్లు, ఒక ప్రత్యేక ప్లేస్‌మెంట్ సెల్, పోటీ పరీక్షల సెల్, యాక్టివ్ అకడమిక్ కౌన్సిల్, సైన్స్ క్లబ్, ఎన్సిసి వింగ్ ...2లో...



కేకులు కట్ చేసి పార్టీ నాయకులకు అందజేస్తున్న దృశ్యం

**ఘనంగా సోనియా గాంధీపుట్టినరోజు వేడుకలు**

## దేశానికి సోనియా నాయకత్వం అనివార్యం

**: గౌడపేరు చిట్టిబాబు**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు ఆ పార్టీ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు చిత్తూరు శివశంకర్ ఆధ్వర్యంలో శనివారం తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిసిసి ప్రధాన కార్యదర్శులు గౌడపేరు చిట్టిబాబు, తమటం వెంకట నరసింహులు ముఖ్య అతిథులుగా హాజరై భారీ కేకును కట్ చేసి సోనియా గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి పిల్లలకు స్వీట్లు చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శులు గౌడపేర చిట్టిబాబు, ...2లో...

సూర్య
ఆదివారం
10 డిసెంబర్2023

## "రాష్ట్రానికి మరిన్ని 'శ్రీసిటీ' లాంటి...

(మొదటిపేజీ తరువాయి)

శ్రీసిటీలో యేర్పాటవ్వడం హర్షణీయమన్నారు. దేశంలో పెట్టుబడులకు అనువైనవిగా విదేశీ పారిశ్రామిక వేత్తలు భావించే 10 ముఖ్య ప్రాంతాల్లో శ్రీసిటీ ఒకటిగా నిలవడం గర్వకారణమన్నారు. ఇక్కడ నిర్వహించబడుతున్న వివిధ పరిశ్రమల్లో ప్రత్యక్షంగా 60 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలిగాయన్నారు.పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు.చుట్టుపక్కల గ్రామాల యువతకు తమ పరిశ్రమల అవసరాలకు తగిన శిక్షణ ఇచ్చి మరీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమని ఆయన అన్నారు.సుమారు ఎనిమిది వేల ఎకరాల్లో విస్తరించిన శ్రీసిటీలో పర్యావరణ,పారిశుధ్య ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించడం ఆదర్శప్రాయమని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. రవీంద్ర సన్నారెడ్డి కొమ్మినేనిని దుశ్శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా 2008లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి శ్రీసిటీ యేర్పాటు ప్రతిపాదించి, స్వయంగా ప్రారంభించిన సంగతిని ఛైర్మన్ గుర్తు చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా డా.వైఎస్ రాజశేఖర రెడ్డి తలపెట్టిన పారిశ్రామిక వాడలు అమలయ్యి, పారిశ్రామిక అభివృద్ధి జరిగి వుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెరిగి వుండేవని ఆయన అన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయ్యేదని ఆయన అన్నారు.శ్రీసిటీని సందర్శించిన కొమ్మినేనికి రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు.శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఒ.ఎస్.డి.ఎస్.శ్రీనివాస జీవన్, శ్రీసిటీ జిఎం రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో...

(మొదటిపేజీ తరువాయి)

సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివాదాలు లేని గ్రామాలు తయారు చేయడమే లక్ష్యమని, జిల్లాలో లోక్ అదాలత్ ద్వారా సత్వర ఫలితాలను ప్రజలకు అందించుటకు కోసం కృషి చేస్తున్నామన్నారు.జిల్లాలో పెండింగ్ లో ఉన్న అన్ని కేసులు రాజీ చేయడమే లక్ష్యంగా పోలీసు, రెవెన్యూ బ్యాంకు లు, ప్రవేట్ చిట్ కంపిణి లు, బీమా సంస్థలు అందరు సహకరించాలని సూ చించారు.చిత్తూరు జిల్లాలో ఎక్కువ కేసులు రాజీ చేసి రాష్టం లోనే జిల్లాను మొదటి స్థానం లో నింపడానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 13 మండలాల్లో 39 బెంచ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కోర్టు నందు 8 బెంచ్ లు ద్వారా సుమారుగా వివిధ రకాల కేసులు రాజీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

## ఎస్వీ ఆర్ట్స్ కళాశాలకు...

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయి. అంబేద్కర్ రీజినల్ స్టడీ సెంటర్, ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్శిటీ స్టడీ సెంటర్ ఉన్నాయి. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి హాస్టల్ బ్లాక్ ను ప్రారంభించారు. ఛైర్మన్, ఈవో అభినందన టీటీడీకి చెందిన ఎస్వీ ఆర్ట్స్ కళాశాలకు అటానమస్ హోదా లభించడానికి కృషి చేసిన టీటీడీ జేఈవో సదా భార్గవి, విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం.భాస్కర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.నారాయణమ్మ, కళాశాల అధ్యాపక బృందాన్ని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## దేశానికి సోనియా...

(మొదటిపేజీ తరువాయి)

తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ దేశం కోసం సర్వస్వం త్యాగం చేసిన సోనియా గాంధీ కుటుంబం దేశానికి ఆదర్శమన్నారు. పదవుల కోసం కాకుండా దేశ అభ్యున్నతి కోసం సోనియా గాంధీ కుటుంబం ప్రయత్నిస్తోందని తెలిపారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఎన్నికల్లో సోనియా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. 2024 ఏపీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు మేలు చేసే పథకాలను అమలు చేసే శక్తి సామర్థ్యాలు కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. తెలంగాణలో ప్రవేశపెట్టిన పథకాలను ఏపీలో కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు. సోనియా, రాహుల్ గాంధీల నాయకత్వంలో భారతదేశంలో సుస్థిరత, మత సామరస్యం పరిఢవిల్లుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా ఉన్నారని చెప్పారు. ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు శివశంకర్ మాట్లాడుతూ ఈ దేశానికి సోనియా గాంధీ నాయకత్వం ఎంత అవసరమని చెప్పారు. నిస్వార్ధ సేవ, దేశభక్తి నిండిన ఆ కుటుంబంలో రాహుల్ గాంధీని ఈ దేశానికి ప్రధానమంత్రిని చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అప్పుడే దేశం ప్రగతి పథంలో ముందుకు వెళుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## శ్రీవారి సుప్రభాత సేవలో...

(మొదటిపేజీ తరువాయి)

ఆయన సతీమణి మాజీ ముఖ్యమంత్రి రబ్రీ దేవి, ఆయన తనయుడు బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ కలిసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం వీరికి వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్ధప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజస్వీ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులను చాలా కాలం తర్వాత అందుకోవడం జరిగిందని, తన కుమార్తేకు తలనీలాలు సమర్పించడం జరిగిందని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకోవడం జరిగిందన్నారు.

# భవన నిర్మాణ పనులను వేగవంతం చేయండి - టీటీడీ జేఈవో సదా భార్గవి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**



భవన నిర్మాణాలను పరిశీలిస్తున్న జేఈవో సదా భార్గవి

స్విమ్స్ ఆసుపత్రి లో నూతనంగా నిర్మిస్తున్న బాలాజీ ఆంకాలజీ భవన నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జేఈఓ సదా భార్గవి అధికారులను ఆదేశించారు. శనివారం భవన నిర్మాణ పనులు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. క్యాన్సర్ పేషెంట్లు సౌకర్యార్థం నూతనంగా నిర్మితమవు తున్న శ్రీబాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ ఐదంతస్తుల భవన నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఎం.బి.బి.ఎస్ విద్యను అభ్యసించే మహిళా విద్యార్థినిల సౌకర్యార్థం నిర్మితమవుతున్న ఐదంతస్తుల అదనపు గదుల హాస్టల్ భవన నిర్మాణ పనులను కూడా పరిశీలించి అన్ని పనులను వేగవంతంగా పూర్తిచేసి సకాలంలో అందుబాటులోనికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిమ్స్ ఉపకులపతి డాక్టర్ ఆర్ వి.కుమార్, శ్రీబాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ జయ చంద్ర రెడ్డి, టిటిడి ఇంజనీరింగ్ విభాగంతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల్లో చదువుతోబాటు విలువలను పెంపొందించాలి



**పలమనేరు, మేజర్‌న్యూస్:**

పిల్లలకు చదువుతో బాటు విలువలను నేర్పించడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని శతావధాని ఆముదాల మురళి అన్నారు. శనివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి 11వ వార్షికోత్సవాన్ని కళామందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విలువలు నీతి పద్యాలు, నీతి కథలు బాగా ఉపకరిస్తారన్నారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు మాట్లా డుతూ.. ఒక సంస్థ ను 11 సంవత్సరాలుగా నిర్వహిస్తూ వేలాది కార్యక్రమాలు చేయడం సామాన్య విషయం కాదన్నారు. రాష్ట్రంలో పిల్లలతో కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ప్రత్యేకతను చాటుకుందన్నారు. తెలుగు భాషను రెండు దశాబ్దాలుగా ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదన్నారు. జాతీయ విద్యావిదానం ప్రకారం పాఠశాల విద్యను మాతృభాషలో కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వార్షికోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన వివిధ భాషా పోటీలలో గెలుపొందిన 60. మంది పిల్లలకు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు, పుష్పలు జ్ఞాపికలు, ప్రశంశాపత్రాలు, పుస్తక బహుమతులు అందించారు. వివిధ రంగాలలో విశేష సేవలు అందిస్తున్న ఈ డా? బ్రహ్మానందరెడ్డి, రఘుపతిరామస్వామి, ముని రెడ్డి, కీర్తి, మురళీధరరాజు, నగేష్, కవిత, వేలాయుదం, మధుమోహన్రావు ఆనందనాయుడు, మొగిలయ్యశెట్టి, రెడ్డెమ్మ లకు వార్షికోత్సవ పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జింకా లక్ష్మీనారాయణ, ధనంజయ, డా రజని, శివకంకర్, సుదర్శ నాచారి, గురుమూర్తి, గాలి గుణశేఖర్ నాయుడు,ఎం ఇ ఓ వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ ఆరంభంలో పిల్లలు చేసిన నృత్యాలు సభికులను ఎంతగానో అలరించాయి.

# ఆడ పిల్లను ఎదగనిద్దాం, చదవనిద్దాం

**బైరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి అధ్యక్షతన మహతీ ఫౌండేషన్ వారి సహకారంతో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం జరిగినది డాక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అని బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, గర్భవతులు ప్రతినెల గర్భ పరీక్షలు చేసుకుని పోషకా హారం తీసుకోవాలని రక్తహీనతను నివారించాలని తద్వారా ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిస్తారని తెలిపారు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, ప్రభుత్వాసుపత్రిలో కాన్పు లు చేసుకోవాలని ప్రమాదకర లక్షణములు ఉన్న గర్భవతులు ప్రత్యేక జాగ్రత్తలు, కాన్పు అంచనా డేటుకు ముందే ఆసుపత్రిలో అడ్మిట్ కావాలని సూచించారు. సిహెచ్ఓ అనూరాధ, సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ తల్లిపాలు, అనుబంధ ఆహారం, వ్యక్తిగత శుభ్రత కుటుంబ నియంత్రణ, శ్వాస కోస వ్యాధులు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాలిని సి హెచ్ ఓ లు సూపర్వైజర్లు సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.



## శ్రీ భక్త కనకదాస విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



**కుప్పం, మేజర్‌న్యూస్:**

కుప్పం - పలమనేరు జాతీయ రహదారిలోని ఏరియా ఆసుపత్రి సర్కిల్ వద్ద శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఏర్పాటుకు కురుబ సంఘం సభ్యులతో కలిసి శనివారం ఎమ్మెల్సీ భరత్ భూమి పూజ చేశారు. ఎన్నో ఏళ్లుగా కుప్పంలో శ్రీ భక్త కనకదాస విగ్రహం ఏర్పాటు చేయాలని కురుబ కులస్తులు ప్రయత్నిస్తున్నారని అయితే విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. అతి త్వరలో విగ్రహ ఏర్పాటును పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## తెలుగుదేశం కార్యకర్త మృతి పట్ల సంతాపం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**

కార్వేటి నగరం మండలం అన్నూరు పంచాయతీ పరిధిలో ఉన్న అల్లాగుంట గ్రామానికి చెందిన ఆమోసు అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహానికి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ థామస్ పూలమాలే వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతని మృతి పట్ల పార్టీకి తీరనిలోటు అన్నారు. ఇది తమ్ముడు నిధి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్ ఎస్సీ సెల్ నాయకులు దామోదరం, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**

కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్వేటినగరం చెందిన కిషోర్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయం వద్ద నిర్వహించారు. దంపతులు ఈ సందర్భంగా ఆలయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం, శనివారం భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలు



క్రీడాకారులకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేస్తున్న ముఖ్య అతిథులు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

42వ మాస్టర్స్ అథ్లెటిక్ స్టేట్ చాంపియన్షిప్ పోటీలు తిరుపతి వేదికగా ఎస్ వి యూనివర్సిటీ మైదానంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రోటోకాల్ డిఆర్ఓ భాస్కర్, రిటైర్డ్ ఆర్డీవో బాబయ్య, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి సుమారు 500 మంది క్రీడాకారులు హై జంప్, లాంగ్ జంప్, త్రిబుల్ జంప్, రన్నింగ్ షాట్ పుట్, కబడ్డీ తదితరుల క్రీడలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులుతో పాటు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఊకా విజయ్ కుమార్, నైనారు శ్రీనివాసులు, గుండాల గోపీనాథ్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ సత్యవేడు కన్వీనర్‌గా నందిని




**సత్యవేడు, మేజర్‌న్యూస్:**

ఆమ్ ఆద్మీ పార్టీ సత్యవేడు నియోజకవర్గ కన్వీనర్‌గా ఎం.నందినిని నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచలపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వారు మాట్లాడుతూ చదువుకున్న రోజుల నుండి పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించి సుదీర్ఘ కాలంగా పార్టీలో చురుగ్గా పాల్గొంటున్న ఎం.నందిని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పార్టీలో బాధ్యతలు నిర్వహిస్తూ సత్యవేడు నియోజకవర్గం నూతన కన్వీనర్ బాధ్యతలు చేపట్టడం హర్షణీయమని పేర్కొన్నారు. పార్టీలో మహిళలు క్రియాశీలక పాత్ర పోషించడానికి, మహిళలను చట్ట సభల్లోకి పంపడానికి ఢిల్లీ ముఖ్యంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్నో సంస్కరణలు చేపట్టారన్నారు.ఢిల్లీలో మహిళా రక్షణ,ఉచిత రవాణా కల్పించిన ప్రధమ రాష్ట్రం ఢిల్లీ నిలిచిందని కొనియాడారు.సత్యవేడు నియోజకవర్గంలోని మండల కన్వీనర్లు పార్టీ సభ్యులు కలిసి 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలని కోరారు.సత్యవేడు నియోజకవర్గ కన్వీనర్ ఎం.నందిని మాట్లాడుతూ సత్యవేడు నియోజవర్గంలో ఆమ్ ఆద్మీ పార్టీనీ ప్రతి ఇంటికి తీసుకెళ్లి,అహర్నిశలు పనిచేసి,గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు.నాపై నమ్మకంతో నియోజకవర్గ బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర ఇంఛార్జి ఆర్.మణినాయుడు, రాష్ట్ర కన్వీనర్ శీరా రమేష్ కుమార్,రాష్ట్ర మహిళా కన్వీనర్ సీతల్ మాదన్,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచలపతి,రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్కే పట్టెం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరి బాల సుబ్రహ్మణ్యం,జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొప్పన శ్రీనివాస్, తదితర నాయకులందరికీ ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రమాదకర స్థితిలో విద్యుత్ స్టార్టర్

**బైరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:**

మండలంలోని నెల్లిపట్ల పంచాయతీ ఓటేరి పాలెంలో ప్రమాదకర స్థితిలో విధ్యుత్ స్టార్టర్ క్రిందే ఉంది, చిన్నపిల్లలు ప్రతి రోజు అక్కడ ఆడుకుంటున్నారు , ఒక కరెంటు ఉన్నప్పుడు చిన్న పిల్లలు వైరులు గాని వాటి ఫీజులు తాకితే ప్రాణ నష్టం కలిగే అవకాశం ఎక్కువ, దయచేసి చిన్న రూమ్ కట్టాలి అని పలువురు గ్రామస్తులు పంచాయతి అధికారులను విన్నవించుకుంటున్నారు.మురికినీటి కాలువలు శుభ్రం చేసి పైన మూత వేయాలని పాత కాలువ పూర్తిగా మూసి పోయిందని డ్రైనేజీని శుభ్రం చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## సేవా యువకుడిని సన్మానించిన తెలుగు సాహితి సాంస్కృతిక సమితి



**గంగవరం, మేజర్‌న్యూస్:**

గంగవరం మండలం సాయి గార్డెన్ సిటీలో నిర్మించిన తెలుగు సాహితీ సాంస్కృతిక సమితి 11 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం పద్యాలు, పాటలు, కళా నృత్యాలతో తెలుగు సాహితీ కళామందిరం వ్యవస్థాపకులు తులసి నాథం నాయుడు అధ్యక్షతన 11వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రూపాల్లో ప్రజా సమస్యలపై పోరాడుతూ సేవలు అందించిన జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా సహాయ కార్యదర్శి వేలాయుధం చేసిన సేవలను గుర్తించి పట్టు శాలవుతో సన్మానించి, తెలుగు తల్లి మెమొంటాను బహుకరించారు. ఈ సందర్భంగా నాయకులు వేలాయుధం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్నందుకు గుర్తించి ఎటువంటి సన్మానం చేయడం ఆనందగా ఉందని ఈ ప్రోత్సాహాన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో మరి కొన్ని సేవలు ప్రజలు అందిస్తానని తెలిపారు. తనను సంబంధించిన తెలుగు సాహితీ సాంస్కృతిక వ్యవస్థాపకులు తులసి నాదం నాయుడు, కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

### చుక్కల నిడిగల్లు పంచాయతీలో

## జెసిపి తో స్మశానం దారి క్లీనింగ

### చుక్కల నిడిగల్లు పంచాయతీలో

### పలు సమస్యలకు పరిష్కారం - సర్పంచ్ చుక్కల కిరణ్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**



శ్రీకాళహస్తి మండలం చుక్కల నిడిగలు పంచాయతీలో శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశం మేరకు సర్పంచ్ చుక్కల కిరణ్ ఆధ్వర్యంలో స్మశానానికి జెసిబి తొ దారి క్లీనింగ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఓటుకుంటే సెంటర్లో భారీ వర్షాలకు కరెంటు సమస్యగా ఏర్పడింది వెంటనే కరెంటు సమస్య లేకుండా చేయడం జరిగింది. పంచాయితీ మొత్తం శానిటేషన్ బ్లీచింగ్ పిచికారి చేయడం జరిగింది.

## సామాజిక సాధికార యాత్ర 14 బదులు 16 కు మార్పు

**పలమనేరు, మేజర్‌న్యూస్:**



పలమనేరు పట్టణంలోని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలమనేరు నియోజకవర్గం నందు ఈనెల 16 వ తేదిన జరగబోవు “సామాజిక సాధికార బస్సు యాత్ర” ను విజయవంతం చేయాలని జిల్లా వైయస్ ఆర్ సీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ మరియు నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఎమ్మెల్యే వెంకటేగౌడ మీడియా సమావేశం శనివారం. నిర్వహించారు. ఈనెల 14 వ జరగవలసిన సామాజిక సాధికారిక బస్సు యాత్ర కేబినెట్ మీటింగ్ జరగనున్న నేపథ్యంలో 16 వ తేదీకి మార్పు చెయ్యడం జరిగిందని తెలిపారు. గంగవరం ఫ్లైఓవర్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమై పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద జరుగుతుందన్నారు.టవర్ క్లాక్ వద్ద భహిరంగ సమావేశం నిర్వహించడం జరుగుందన్నారు.అందరూ సకాలంలోహాజరైసామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు.

## అత్యంత వైభవంగా శ్రీసిటి ఎండీ కుమార్తె పెళ్లి,రిసెప్షన్ వేడుక

**- హాజరైన పలువురు రాజకీయ, పారిశ్రామిక ,సినీ ప్రముఖులు**

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:**



శ్రీసిటి ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి కుమార్తె వివాహం మరియు రిసెప్షన్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.గురువారం రాత్రి చెన్నైలో జరిగిన వివాహ వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సతీమణి దుర్గా స్టాలిన్, మంత్రి రోజా,ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి,రాజ్యసభ సభ్యులు వేమూరి ప్రభాకర్ రెడ్డి,బీద మస్తాన్ రావు,టీటీడీ చైర్మన్ కరుణాకరరెడ్డి,టీటీడీ మాజీ చైర్మన్ లు వైవి సుబ్బారెడ్డి,కనుమూరి బాపిరాజు,శ్వేతా మాజీ చైర్మన్ భూమన్,మాజీ ఎంపీలు చింతామోహన్, కెవిపి రామచంద్రరావు,సిపిఐ నాయకులు నారాయణ,సినీ దర్శకులు రాఘవేంద్రరావు,సినీ నటి మంజు భార్గవి,కేంద్ర మాజీ హోంశాఖ కార్యదర్శి జికె పిళ్ళై, యూఎస్ కు చెందిన పలువురు మిత్రులు,బంధువులు పాల్గొని నూతన వధూవరులు “నిరీష-సాగర్ పంకజ్” లను ఆశీర్వదించారు.శుక్రవారం రాత్రి సూళూరుపేటలో నిర్వహించిన రిసెప్షన్ కార్యక్రమానికి మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి,తిరుపతి ఎంపీ గురుమూర్తి,రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆదిమూలం (సత్యవేడు),సంజీవయ్య (సూళూరుపేట),మధుసూదనరెడ్డి (శ్రీకాళహస్తి),వరప్రసాద్ (గూడూరు),మేకపాటి విక్రమ్ రెడ్డి (ఆత్మకూరు),కోరుముట్ల శ్రీనివాసులు(కోడూరు),మాజీ ఎంపీలు పనబాక లక్ష్మి,నెలవల సుబ్రమణ్యం,మాజీ మంత్రి పరసారత్నం, మాజీ ఎమ్మెల్యేలు హేమలత,తలారి మనోహర్, పనబాక కృష్ణయ్య,సిపిఎం జిల్లా కార్యదర్శి కందారపు మురళి,ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు,ఎస్వీబీసీ చైర్మన్ డా.సాయికృష్ణ యాచేంద్ర, వరదయ్యపాలెం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సామర్ల హరి,గుత్తి త్యాగరాజు,కమిటీ సభ్యులు,పలువురు రాజకీయ ప్రముఖులు,పరిశ్రమల సీఈఓలు,పలువురు అధికారులు,శ్రీసిటీ,సత్యవేడు, వరదయ్యపాలెం, సూళూరుపేట ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.తిరుమల,శ్రీకాళహస్తి,గుడిమల్లం, సురుటుపల్లి ఆలయాలకు చెందిన పురోహితులు విచ్చేసి వేదమంత్రోచ్చారణలతో వధూవరులకు ఆశీర్వచనాలు అందచేశారు. రవీంద్ర సన్నారెడ్డి దంపతులు తమ కుమార్తె వివాహానికి మరియు రిసెప్షన్ కు హాజరైన ప్రతి ఒక్కరినీ పలకరించి,అతిథి మర్యాదలతో ధన్యవాదాలు తెలిపారు.

### మహిళా వర్సిటీలో

## వ్యక్తిత్వ వికాసంపై కార్యశాల



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఇన్ యూనిసెఫ్ ప్రతినిధి వి.ఎస్.రమేష్ బాబు

**తిరుపతి కార్పొరేషన్, మెజర్‌న్యూస్:**

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఆచార్యులు ఎం.ఉషారాణి, వ్యక్తిత్వ వికాసం అంశంలో భాగంగా "చేంజ్ యువర్ హ్యాబిట్స్, చేంజ్ యువర్ లైఫ్" అనే అంశంపై కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిసోర్స్ పర్సన్‌గా రిటైర్డ్ ప్రొఫెసర్, అడ్వకేట్, సైకాలజిస్ట్, సీనియర్ ఇన్వెస్టిగేటర్ ఇన్ యూనిసెఫ్ వి.ఎస్.రమేష్ బాబు హాజరై మాట్లాడారు. జీవితంలో ఎదగడానికి ప్రతి వ్యక్తికి అలవాట్లు, పట్టుదల, సమయపాలన, నిరంతరం కృషి ప్రముఖ పాత్ర పోషిస్తాయని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షురాలిగా వ్యవహ రించిన విభాగాధిపతి ప్రొఫెసర్యం ఎం.ఉషారాణి మాట్లాడుతూ ప్రొఫెసర్ రమేష్ బాబు ఒక ప్రొఫెసర్, అడ్వకేట్, మనోవిజ్ఞాన వేత్తగాను ఆయన ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. అంతేకాకుండా నిరంతర విద్యార్థిగా ఆయన విద్యాసంబంధ విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**- ముఖ్యఅతిథిగా పద్మ శ్రీ అవార్డు గ్రహీత ' డాక్టర్ మైల్ స్వామి అన్నా దోరై**



**కుప్పం, మేజర్ న్యూస్:**

కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మ శ్రీ అవార్డు గ్రహీత 'మూన్ మ్యాన్ ఆఫ్ ఇండియా' గా ప్రసిద్ధి గాంచిన డాక్టర్ మైల్ స్వామి అన్నా దోరై పాల్గొన్నారు. ఆయన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్ -1 మరియు మంగళయాన్ ప్రయోగించడంలో ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా





ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరారు. ఓటమి గురించి చింతించకుండా ధైర్యంగా సవాల్లను ఎదుర్కోవడం వలన సంతృప్తికరమైన జీవితం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బీసీ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు రేపటి సమాజానికి ప్రతీ కలని చదువుతోపాటు అన్ని అంశాలలో అవగాహన పెంచుకోవాలని తెలిపారు. కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజు మాట్లాడుతూ ఇంజనీర్లు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని విద్యార్థులు పరిశోధనలో దేశ అభివృద్ధికి దోహదపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సుధాకర బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరన్, ఆర్ అండ్ బి డైరెక్టర్ డాక్టర్ జి ఎన్ కోదండరామయ్య, మరియు అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 11 నుంచి

# వైకాపా, టిడిపి పోటాపోటీ ప్రచారం

**- పనపాకం నుంచి ప్రచారాన్ని ప్రారంభిస్తున్న తుడా చైర్మన్**

**- చంద్రగిరి పట్టణము నుంచి టిడిపి ప్రచారం**

**- దొంగ ఓట్ల నమోదుపై ముమ్మరంగా ఆందోళనలు చేస్తామని చెప్తున్న టిడిపి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

చంద్రగిరి రాజకీయాలు వేడెక్కుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయాలు రంగులు మారుతున్నాయి. ముమ్మరంగా తమ ఎన్నికల ప్రచారాన్ని చేసేందుకు ఇరు పార్టీల నాయకులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి మండలంలో ఈనెల 11వ తేదీ నుంచి అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేసేందుకు సిద్ధపడుతున్నారు. మరి వైపు దొంగ ఓట్లు తొలగించాలంటూ టిడిపి నాయకులు ఆందోళన చేస్తామని హెచ్చరికలు చేస్తున్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో నుంచి అధికార వైకాపా నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి తనయుడు తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం ఖరారు కావడంతో ఆయన ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. అదేవిధంగా ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నుంచి గతంలో పోటీ చేసి ఓటమిపాలైన పులివర్తి నానిని ఎమ్మెల్యే అభ్యర్థిగా నారా లోకేష్ బాబు ప్రకటించిన విషయం విధితమే. అయితే ఇది పార్టీల నాయకులు గత ఆరు నెలలుగా ముమ్మరంగా ప్రచారాలు చేస్తున్నారు.

**పనపాకం నుంచి గడపగడపకు మోహిత్ రెడ్డి....**

తుడా చైర్మన్, ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు మోహిత్ రెడ్డి గడపగడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని ఈనెల 11వ తేదీ నుంచి చంద్రగిరి మండలం పనపాకం నుంచి తన ప్రజానాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. దాదాపు ఒక నెల రోజులపాటు పనపాకం గ్రామపంచాయతీ నుంచి చంద్రగిరి మండలంలో మోహిత్ రెడ్డి పాదయాత్ర నిర్వహిస్తారు. సోమవారం చంద్రగిరి మండలంలోని మిట్టపాలెం గ్రామ పంచాయతీలో వినాయక ఆలయంలో పూజలు నిర్వహించి, పన పాకం గ్రామానికి వెళ్లి గడప గడప పాదయాత్ర ప్రారంభిస్తారు.

**చంద్రగిరి పట్టణం నుంచి ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం....**

ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు ఈనెల 11వ తేదీ నుంచి జనసేన పార్టీ నాయకులతో కలిసి మీ ఇంటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని చంద్రగిరి పట్టణం నుంచి ప్రారంభిస్తున్నారు. చంద్రగిరి అంబేద్కర్ విగ్రహం సమీపంలోని వినాయక స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలుమాలు వేసి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. దాదాపు చంద్రగిరి మండలంలో నెల రోజులు పాటు ఉమ్మరంగా టిడిపి నాయకులు ప్రచారం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఏర్పాటు చేస్తున్నారు.

**వేడెక్కుతున్న రాజకీయాలు...**

ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ నియోజకవర్గంలో ముఖ్య రాజకీయ పార్టీలు ప్రచారాలు ముమ్మరంగా చేస్తుండడంతో రాజకీయాలు వేడెక్కాయి. పట్టణంలోని నలుగురు కలిసి ఎక్కడ ఉన్న ఇదే చర్చ కొనసాగుతుంది. ఎన్నికల ప్రచారం ఇతర అంశాలపై ప్రజలు చర్చిస్తున్నారు. దీంతో గ్రామాల్లో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. తమ తమ పార్టీల నాయకుల కోసం గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలు ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నారు.

**దొంగ ఓట్ల రద్దు చేయకపోతే ఆమరణ నిరాహార దీక్ష...**

చంద్రగిరి నియోజకవర్గంలో భారీగా దొంగ ఓట్లు నమోదు అవుతున్నాయని అధికారులు స్పందించి దొంగోట్లను రద్దు చేయాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నాని ఇప్పటికే ప్రకటించారు. రెండు రోజుల్లో అధికారులు పారదర్శకంగా దొంగోట్ల రద్దు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్కు ఇతర ఉన్నత అధికారులకు వినతి పత్రాలు కూడా సమర్పించారు. ఆధారాలతో కూడిన వినతి పత్రాలు సమర్పించి, రద్దు చేయకపోతే నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటానని పులివర్తి నాని తెలుపుతున్నారు. అన్ని తాసిల్దార్ కార్యాలయం వద్ద టీడీపీ నాయకులు దీక్షలు చేపట్టేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లుగా సమాచారం.ఏది ఏమైనప్పటికీ చంద్రగిరి నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఎన్నికలకు సమయం ఉన్నప్పటికీ కూడా రాజకీయాలు వేడెక్కడంపై రసవంతమైన చర్చ కొనసాగుతోంది.

# కుట్ర రాజకీయాలు టిడిపికే సాధ్యం

**- అవినీతి రాజకీయాలకు పచ్చ నేతలు ఆదర్శం**

**- భూమన ఖ్యాతిని దిగజార్చేందుకే టిడిపి విమర్శలు : వైఎస్ఆర్సిపి నేతలు**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**




నగర అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ ఆశేష ప్రజాధరణ పొందుతున్న భూమన కుటుంబం ఖ్యాతిని దిగజార్చేందుకే టిడిపి నేతలు అసత్య ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆరే.ఆజయ్ కుమార్ మండిపడ్డారు. శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా చీత్కారానికి గురైన టీడీపీ నేతలు అధికార దాహంతో వచ్చి అబద్దపు మాటలతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నానికి దిగడం సిగ్గుమాలిన చర్య అన్నారు. టీడీపీకి రాజకీయ బ్రోకర్ వ్యవహరిస్తూ అనం వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, అభినయరెడ్డిపై అవినీతి నిందారోపణలు చేస్తూ పచ్చ రాజకీయ విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు. గతంలో టీటీడీ చైర్మెన్ గా పూర్తి స్థాయిలో సమగ్రమైన విధులు నిర్వహించి ఆశేష భక్తజనం మన్ననలు అందుకున్నారన్నారు. అదే తరుణంలో తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై సీబీఐ విచారణ చేపట్టాలని స్వయంగా నిరాహారదీక్షకు కూర్చున్న దమ్మున్న నాయకుడు భూమన కరుణాకరరెడ్డి అని స్పష్టం చేశారు. కరుణాకరరెడ్డి నిజాయితీ తెలిసిన ప్రభుత్వమే ఈ విషయంపై వెనక్కు తగ్గించన్న విషయాన్ని గుర్తుంచుకోలన్నారు. అభివృద్ధి అంటే తెలియని, దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా పాలన సాగించి టీడీపీకి ప్రజా ఓటుతో దిమ్మతిరిగి గుణపాఠం చెప్పినా బుద్ధిరాక తప్పుడు ఆరోపణలకు దిగడం వారి దిగజారుతనానికి నిదర్శనమన్నారు. తిరుపతిలో టీడీఆర్ బాడ్స్ జారిలో 4 వేల కోట్లు ఆవినీతికి పాల్పడ్డారని వచ్చ అబద్ధాలను ప్రచారం చేయడం టీడీపీ కుట్ర రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. టీడీఆర్ బాండ్స్ లో మీరు చెప్పిన అబద్దపు అవినీతి కుట్ర ఆరోపణలు అసత్యమని నిరూపించేందుకు బహిరంగ చర్చకు సిద్ధమని, ఆనం వెంకటరమణ సైతం సిద్ధం కావాలని ఆయన నవాల్ విసిరారు. మోకాలికి, బోడిగుండుకు ముడివేసినట్లు టీడీపీ నేతల విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు. అబద్ధాలకు కుట్ర రాజకీయాలకు, వెన్నుపోటుకు నిలువెత్తు నిదర్శనమైన టీడీపీ నేతల మాటలు ప్రజలు నమ్మరన్న విషయాన్ని గుర్తించి, వసలేని విమర్శలతో అబాసుపాలు కావద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ సీపీ నేతలు దొడ్డారెడ్డి మునిరెడ్డి, పుల్లూరు అమరనాథరెడ్డి, జేసీఎస్ అధ్యక్షుడు బాలికెట్టి కిషోర్, పసుపులేటి సురేష్ రాయల్, మహేష్, శేఖర్ రాయ్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## శ్రీవారి సేవలో చెన్నూరు

## కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి

**తిరుమల, మేజర్‌న్యూస్:**



తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుటుంబం దోపిడిపై శ్వేత పత్రం విడుదల చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించడం జరిగిందని తెలంగాణ కాంగ్రెస్ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చెప్పారు. ఇవాళ వేకువజామున స్వామి వారి సుప్రభాత సేవలో వివేక్ వెంకటస్వామి కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చినా ఆయన మీడియాతో మాట్లాడుతూ. తెలంగాణలో నియంతృత్వ పాలన అంతమయిందని, ప్రజల ఆకాంక్ష మేరకు ప్రజా ప్రభుత్వం వచ్చిందన్నారు. సింగరేణిలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాంమని, మిషన్ భగీరథ పెయిల్ అయిందని, ఎక్కడా మంచి నీరు రావడం లేదన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టులో దోపిడీ జరిగిందని, కాలేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ముంపు బాధితులకు న్యాయం చేస్తాంమన్నారు..పది సంవత్సరాలలో ప్రజా ధనం దుర్వినియోగంపై వైట్ పేపర్ తీసుకురావాల్సి ఉందని, అవినీతి సొమ్ముతో ఇతర రాష్ట్రాలలో రాజకీయాలకు దుర్వినియోగం చేశారని, ధరణి పోర్టల్ తో కల్వకుంట్ల కుటుంబం భూ దందాకు పాల్పడిందని విమర్శించిన ఆయన, తెలంగాణ రాష్ట్రంలో దోపిడిపై శ్వేత పత్రం విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించడం జరిగిందన్నారు.

### నేడు బేడి ఆంజనేయస్వామివారికి ప్రత్యేక అభిషేకం

**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల శ్రీవారి ఆలయం ఎదురుగా వెలసివున్న శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి డిసెంబర్ 10వ తేదీన ప్రత్యేక అభిషేకం నిర్వహించనున్నారు. కార్తీక మాసం చివరి ఆదివారం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మూలమూర్తికి ఉదయం పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపులతో విశేషంగా అభిషేకం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు ఆలయ అర్చకులు పాల్గొంటారు.

### నేడు మొదటి ఘాట్‌లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక అభిషేకం

**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని నడకమార్గం చెంత వెలసివున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ఆదివారం ప్రత్యేక అభిషేకం నిర్వహించనున్నారు. కార్తీక మాసంలో స్వాతి తిరునక్షత్రం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో మూలమూర్తికి ఉదయం పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపులతో విశేషంగా అభిషేకం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు ఆలయ అర్చకులు పాల్గొంటారు.

### పాఠశాల వాటర్ ట్యాంక్ కింద పేరుకుపోయిన చెత్త

**సారూ చెత్తకుప్పలను తొలగించండి-!**




**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**

మండలంలోని పచ్చికాపలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉన్న వాటర్ ట్యాంక్ కింద పేరుకుపోయిన చెత్తకుప్పలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. పాఠశాల ఆవరణంలో ఉన్న చెత్తను చూసి స్థానికులు భయాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకరమైన వ్యాధులు సంభవించే అవకాశం ఉన్నాయని అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. చెత్త కుప్పలు తొలగించి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు.

## శివయ్య నిత్యాన్నదానం, గోసంరక్షణ పథకంనకు విరాళం

**- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు మంజూరు తారక్ శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకి నిత్యాన్నదానం గోసంరక్షణ పథకంనకు విరాళంగా చెన్నై పట్టణం వాస్తవ్యులైన శ్రీ కైలాస ట్రస్ట్ అధినేత ఎస్ రాజకుమార్ కుటుంబ సభ్యులతో కలిసి నిత్యాన్నదానం 68,880 గోసంరక్షణకు 5000 శ్రీకాళహస్తీ శ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానానికి అందజేశారు. వారికి ధర్మకర్తల మండలి అధ్యక్షులు గారు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించి స్వామి-అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసి వారి కుటుంబ సభ్యులందరూ తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర యొక్క చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు ఆలయ అర్చకులచే వేదమంత్రాలతో ఆశీర్వాదం ఇప్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పట్టణ ప్రముఖులు శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణ

**రేణిగుంట, మేజర్ న్యూస్:**




రేణిగుంట మండలం కొత్తపాలెం ఎస్టీ కాలనీ తుఫాన్ బాధితులకు అమెజాన్,డొనేట్‌కార్ట్ సౌజన్యంతో ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం మిచాంగ్ తుఫాన్ ప్రభావం వల్ల రేణిగుంట మండల పరిధిలోని ఇబ్బందులు పడుతున్న బాధితులకు నిరుపేదలకు అండగా నిలిచి బియ్యం పది రకాల నిత్యావసర సరుకులు,దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు మాట్లాడుతూ డొనేట్‌కార్ట్ ద్వారా అమెజాన్ వారు తుఫాన్ బాధితులకు సహాయం చేయటం హర్షించదగ్గ విషయమని అన్నారు. కురిసిన వర్షాలకు నిరుపేద కుటుంబాలు చాలా ఇబ్బందులు ఎదుర్కున్నాయని తెలిపారు.ఆషా సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రేణిగుంట మండలం పరిధిలో మొత్తం ఐదు గ్రామాల్లో నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆనంతరం రేణిగుంట గ్రామ పంచాయతి సర్పంచ్ నగేషం మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి పేదలకు సహాయం చేయటం గొప్ప విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట ,మండల కోఆప్షన్ నెంబర్ అసన్ సాహెబ్,గంగయ్య,రాజేంద్ర,తులసి రాజన్,ఆషా సంస్థ ముఖ్య సలహాదారులు అమ్ములు రాజు,శ్రీనివాసులు, వాలంటీర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా యువకుడిని సన్మానించిన తెలుగు సాహితి సాంస్కృతిక సమితి



**గంగవరం, మేజర్‌న్యూస్:**

గంగవరం మండలం సాయి గార్డెన్ సిటీలో నిర్మించిన తెలుగు సాహితీ సాంస్కృతిక సమితి 11 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం పద్యాలు, పాటలు, కళా నృత్యాలతో తెలుగు సాహితీ కళామందిరం వ్యవస్థాపకులు తులసి నాథం నాయుడు అధ్యక్షతన 11వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రూపాల్లో ప్రజా సమస్యలపై పోరాడుతూ సేవలు అందించిన జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూల న సంస్థ జిల్లా సహాయ కార్యదర్శి వేలాయుధం చేసిన సేవలను గుర్తించి పట్టు శాలవుతో సన్మానించి, తెలుగు తల్లి మెమెంటాను బహుకరించారు. ఈ సందర్భంగా నాయకులు వేలాయుధం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్నందుకు గుర్తించి ఎటువంటి సన్మానం చేయడం ఆనందగా ఉందని ఈ ప్రోత్సాహాన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో మరి కొన్ని సేవలు ప్రజలు అందిస్తానని తెలిపారు. తనను సంబంధించిన తెలుగు సాహితీ సాంస్కృతిక వ్యవస్థాపకులు తులసి నాదం నాయుడు, కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# జనం కోసం జనసేన భవిష్యత్ గ్యారంటీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**

జనం కోసం జనసేన భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని పాలసముద్రం పంచాయితీ మణిపురంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి యుగంధర్ పొన్న ఆధ్వర్యంలో:జనం కోసం జనసేన కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్జి యుగంధర్ మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందన్నారు, ఒక్కసారి జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు ఎవరికి అభ్యర్థి కేటాయించిన వారికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించితే రాష్ట్రం నియోజకవర్గ అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, కార్వేటి నగర్ మండల అధ్యక్షులు శోభన్ బాబు, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, చిత్తూరు జిల్లా కార్యక్రమం కమిటీ సభ్యులు భానుచంద్రారెడ్డి, యువజన కార్యదర్శి అన్నమలై, కార్వేటి నగరం మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, కార్వేటి నగర్ మండల ప్రధాన కార్యదర్శి హరీష్, వెదురుకుప్పం మండల



ఉపాధ్యక్షులు సతీష్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వాసు నాయుడు, మండల కార్యదర్శి ప్రవీణ్, నియోజకవర్గ యువజన కార్యదర్శి కోదండన్, జనసేన నాయకులు దేవా నాయుడు, నరేష్, వినోద్, బాలాజీ, కుమార్, మోహన్, వెంకటేష్, పెద్దబ్బ, గిరి, రామచంద్ర మందడి, బాలయ్య, కిషోర్, దొరసామి రాజు, రమేష్, అరుణ్ పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం-కలికిరినారాయణస్వామి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**



రాజకీయ ప్రజా క్షేత్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందాలంటేకాంగ్రెస్ తోనె సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తుంది ,చేసేదే చెబుతుందని తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ కి విజయం చేకూర్చిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందని జీడీ నెల్లూరు నియోజకవర్గ కన్వీనర్ కలికిరి నారాయణ స్వామి అన్నారు.శనివారం ఎఐ సిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మ దినోత్సవ సందర్భంగా జీడీ నెల్లూరు లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు పండ్లను పంచిపెట్టి కేక్ కట్ చేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో పదికాలాల పాటు జీవించి వారి సమక్షంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా భారత దేశాన్ని ప్రగతి పథంలో నడిపించాలని ఆశాభావం వ్యక్తంచేశారు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో భాగంగా ఈ రోజు నుంచి మహిళల కు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు,ఆంధ్రప్రదేశ్ లో కూడా రాబోయే ఎన్నికల్లో గెలిచి చెప్పిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేయబోతుందని ధీమా వ్యక్తం చేశారు,రాబోయే రోజుల్లో ఆంధ్ర ప్రదేశ్ కుఇచ్చిన హామీలను కూడా నెరవేర్చే దిశగా అడుగులు వేయబోతుందని ధీమా వ్యక్తం చేశారు,కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జీడీ నెల్లూరు నియోకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు గోవర్ధన్ రెడ్డి,సుబ్బరాయులు, కన్నన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసు, వీరమోహన్,గోపిగౌడు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

## - 22 మంది కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక




**కుప్పం, మేజర్ న్యూస్:**

కుప్పం లయన్స్ క్లబ్ వారు శనివారం నాడు కుప్పం పరిసర ప్రాంతాల్లోని ప్రజలు కోసం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్థానిక పి.ఈ.ఎస్ అర్బన్ ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి కుప్పం చుట్టూ పక్కల గ్రామాల ప్రాంతాల్లోని వృద్ధులు, దీర్ఘకాలిక కంటి సమస్యలతో బాధ పడుతున్న వారు పాల్గొని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నట్టు లయన్స్ క్లబ్ జోనల్ చైర్పర్సన్ డా. ఎ.మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా డా. ఎ. మహేష్ మాట్లాడుతూ కన్ను మనకు వెలుగు లాంటిదని ప్రపంచాన్ని మనకి పరిచయం చేస్తున్న కంటిని ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలి కానీ ఇప్పుడు ఉన్న ఆధునిక యుగంలో సెల్ ఫోన్లను ఉపయోగించడం వల్ల ఎక్కువగా టీవీలను చూడడం వలన దీర్ఘకాలిక కంటి సమస్యలతో బాధపడుతున్నం అట్టి సమస్యలు ఉన్న చికిత్స చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత సరిపోక పేదవారు వారి కంటి చూపుని కోల్పోతున్న సంఘటనలను మన చుట్టూ ఎన్నో చూస్తున్నాం అలాంటి వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో కుప్పం ప్రాంతంలో లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం తమకు ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. అదే విధంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ సత్యేంద్ర శేఖర్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా లయన్స్ క్లబ్ సభ్యులు ఆలోచనతో ప్రతి నెల రెండవ శనివారం వాడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వస్తుందని, దీర్ఘకాలిక కంటి సమస్యతో బాధపడుతున్న వారు ఉచిత కంటి శిబిరంలో పాల్గొని వైద్యం పొందుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ కంటి వైద్య శిబిరానికి తోడ్పాటు అందిస్తున్న కుప్పం. పి.ఈ.ఎస్ ఆసుపత్రి వారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైద్య శిబిరంలో 106 మంది కంటి సమస్యలతో బాధపడుతున్న వారు వచ్చారని, అందులో 22 మందిని శస్త్ర చికిత్సకు పి.ఈ.ఎస్. ఆసుపత్రికి వైద్యులు సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో వైద్య శిబిరానికి వచ్చిన వారికి లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ భాస్కర్ భోజన ఏర్పాట్లు చేసినట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి పిజి సెల్వం, డైరెక్టర్లు సెంథిల్, శివ, లెనిన్, మతిన్, చరణ్, సుబ్రహ్మణ్యం, మణి, గిరిధర్, కుప్పం సమాచారం సభ్యులు ఖలీమ్, గని, పి.ఈ.ఎస్. వైద్యులు, పి ఆర్ ఓ అంజి, తదితరులు పాల్గొన్నారు.

## పుత్తూరులో తుఫాన్ బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణి



నిత్యవసర సరుకులను అందిస్తున్న మంత్రి సోదరుడు రాంప్రసాద్ రెడ్డి

**పుత్తూరు, మేజర్ న్యూస్:**

రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా సోదరులు వై.రాం ప్రసాద్ రెడ్డి పుత్తూరు మునిసిపాలిటీ మరియు రూరల్ మండల పరిధిలోని సుమారు 234 మంది తుఫాన్ బాధితుల కుటుంబాలకు శనివారం నిత్యావసర వస్తువుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. నగరి నియోజకవర్గం లోని పుత్తూరు మునిసిపాలిటీ మరియు రూరల్ మండల పరిధిలో తుఫాన్ వలన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమై పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఇల్లు కోల్పోవడం వలన తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిత్యావసర వస్తువులను ఆయన పంపిణి చేశారు. పుత్తూరు మునిసిపాలిటీ మరియు రూరల్ మండల పరిధిలో ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, ఒక లీటర్ నూనె మరియు ఒక కిలో కందిపప్పు వంతున 234 తుఫాన్ బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మునిసిపాలిటీ మరియు రూరల్ మండల ప్రజా ప్రతినిధులు, మండల రెవిన్యూ అధికారులు, వైఎస్సార్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు బియ్యం,చీరలు దుప్పట్లు పంపిణీ

**పుత్తూరు, మేజర్న్యూస్:**



వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందిస్తున్న సుగీత

తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలం పరిధిలోని బంగళా పంచాయతీ నల్లప్ప నాయుడు కండ్రిగ ఎస్టి కాలనీ గ్రామానికి చెందిన వరద బాధిత 16 నిరుపేద కుటుంబాలకు బియ్యం 10 కేజీలు, దుప్పట్లు, చీరలు బాధిత కుటుంబాలకు సుగిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారితో డి.సుగిత మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత భవిష్యత్తు ఉంటుందని ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిచ్చాటూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వెంకటముని, బంగళా సర్పంచ్ అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# మిచ్ఛాంగ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతంలో పంట నష్ట పరిశీలన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిడాక్టర్ థామస్

**కార్వేటినగరం, మేజర్న్యూస్:**



కార్వేటినగరం మండలం, అల్లగుంట పంచాయతీలో మిచాంగ్ తుఫాన్ ప్రభావం వలన 5 ఎకరాల వరి పంట నష్టపోవడం సమాచారం అందుకున్న నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ రైతుతో కలిసి పొలంలో పర్యటించి, ప్రభుత్వం తరపున పంట నష్టపరిహారం అందించాలని వ్యవసాయ క్షేత్ర అధికారులకు తెలియజేసి, డిప్యూటీ సీఎం నారాయణస్వామి కనీసం స్పందించకపోవడం చాలా దారుణమన్నారు. మండలంలో ఉన్న వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి తుఫాను దెబ్బతిన్న పంటలను పరిశీలించి ప్రభుత్వం నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించకపోతే వ్యవసాయ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.

# సాటి మనిషిని మనిషిగా గుర్తించండి

## - డాక్టర్ మర్థాల రవిబాబు

**రేణిగుంట, మేజర్ న్యూస్:**




జాతీయ సేవ విభాగము మరియు బిఎస్ మరియూ హేచ్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యం లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంపై శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్ లో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, అసిస్టెంట్ ప్రొఫెసర్,హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్, ఎస్.వి.యూనివర్సిటీ మరియు సెక్రటరీ ,ఆకాంక్ష స్వచ్ఛంధ సేవ సంస్థ డా.ఎం.రవిబాబు హాజరైయ్యారు. ఈ సంద్భంగా అయన మట్లాడుతూ మానవ హక్కులు అనేవి మన శరీరంలో అంతర్భాగం అని అవి మన పుట్టుక నుంచి మన చనిపోయ్యే వరకు మనతోనే ఉంటాయి అని అలాగే మానవుడు స్వేచ్ఛ జీవి అని అంటారు కానీ మన చుట్టూ వున్న కొన్ని పరిస్థితులు వల్ల స్వేచ్ఛ ని కోల్పోయే పరిస్థితులు వస్తున్నాయి అని తెలిపారు. కులమతాలకు , ధనిక పేద అనే తేడా లేకుండా అందరికీ ఒకే రకమైన స్వేచ్ఛ మరియు హక్కులు ఉన్నాయి అని తెలిపారు. ఆనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే మంచి నడవడిక అలవర్చుకోవాలి అని మనం బాగుంటే మన దేశము బాగుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి బాబుని దుసాలువతో ఘనంగ సత్కరించి స్వామివారి చిత్రపట్నాన్ని బహుకరించారు. చైర్మన్ మన్నెం రామిరెడ్డి ,డైరెక్టర్స్ మన్నెం. రామసుబ్బారెడ్డి మన్నెం.అరవిందుకుమార్ రెడ్డి,జాతీయ సేవ విభాగం ఆఫీసర్ ఎస్.చక్రిశ్రీధర్, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మీ సేవలు మరువము

## - పెద్దిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన తొండంబొట్టు గ్రామస్థులు



**వరదయ్యపాలెం, మేజర్న్యూస్:**

వరదయ్యపాలెం మండలము లోని తొండం బట్టు పంచాయతీలోని సిద్దాపురం,ఎంజి నగర్ గిరిజన,హరిజన వాడ కాలనీలకు స్థానికుడు ఐన శ్రీకాళహస్తి దేవస్థానం పాలక మండలి సభ్యులు పెద్దిరెడ్డి మల్లి ఖార్జునరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో వరదల కారణంగా అంధకారమైన కాలనీల కు వెలుగులు నింపారు. పెద్దిరెడ్డి మల్లికార్జున రెడ్డికి, విద్యుత్ శాఖ అధికారులకు కాలనీల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# "మహిళ అభ్యున్నతికి అధిక ప్రాధాన్యత"



**కుప్పం, మేజర్ న్యూస్:**

దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో మహిళా అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గమ్మ పేర్కొన్నారు. జగనన్నతో జనం భరత్ అన్నతో మనం కార్యక్రమంలో భాగంగా కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో శనివారం దుర్గమ్మ పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి సారె అందజేశారు. రానున్న ఎన్నికల్లో కుప్పం వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న భరత్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి మహిళ పైన ఉందని ఆమె పేర్కొన్నారు.

# దర్గాగా కుంట పరంబోకు స్థలం ఆక్రమణ

## - నిర్మాణ పనులను తొండవాడ అధికారులు

**చంద్రగిరి, మేజర్ న్యూస్:**



చంద్రగిరి పట్టణంలో భూములు ధరలు రోజురోజుకు పెరుగుతుండడంతో అక్రమార్కులు పంజా విసుతున్నారు. ఎక్కడ ప్రభుత్వ స్థలం కనబడిన అప్పటికప్పుడే కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారు. ఎప్పటికప్పుడు అధికారులు ప్రభుత్వ భూమిని సంరక్షించేందుకు ప్రయత్నిస్తున్న అక్రమార్కులు మాత్రం సెలవు దినాలలో నిర్మాణాలు చేస్తున్నారు. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో 50 లక్షల రూపాయలు విలువైన కుంట పరంబోకు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. వివరాల్లోకి వెళ్లగా..చంద్రగిరి మండలం తొండవాడ గ్రామపంచాయతీ, అరుణ కాలనీ సమీపంలోని తొండవాడ లెక్కల దాఖల సర్వే నెంబర్ 306/1లో కుంటపరంబోకు స్థలం ఉంది. ఈ స్థలంపై చంద్రగిరి పట్టణానికి చెందిన ఓ వ్యక్తికి కన్ను పడింది. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో రెవిన్యూ అధికారులు విధులకు హాజరుకారనే ఉద్దేశంతో ఈ వ్యక్తి అప్పటికప్పుడే జెసిపి సాయంతో గుంతలోని తీసి పిల్లర్స్ వేసి ఇంటి నిర్మాణం చేపట్టాడు. విషయం తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో ఫోటోలు వైరల్ చేశారు. దీంతో మీడియా ప్రతినిధులు వెళ్లి నిర్మాణాలను ఎలా చేశారని ఆరా తీయగా ఆవ్యక్తి మాకు పట్టాలు ఉన్నాయని బుకాయించాడు. ఫోటోలు తీసుకొని ప్రభుత్వ పరంబోకు స్థలం కబ్జా అని సోషల్ మీడియాలో పలువురు వైరల్ చేయడంతో నిర్మాణం చేపట్టిన వ్యక్తి అక్కడ నుంచి పరారయ్యాడు. అనంతరం చంద్రగిరి మండల తాసిల్దార్ శిరీష ఆదేశాల మేరకు తొండవాడ వీఆర్వో యజ్ఞశ్రీ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని అక్రమ కట్టడాలు తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్రమ కట్టడాలు నిర్మిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇది కుంట పరంబోకు స్థలమని ఈ స్థలంలో ఎవరు ప్రవేశించరాదని బోర్డు ఏర్పాటు చేశారు. దీంతో చంద్రగిరి ప్రజలు అధికారులను ప్రశంసించారు.

## నేడు గ్రూప్స్ పరీక్షలపై అవగాహన

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్స్ సెలక్షన్ ప్రకటన నేపథ్యంలో తిరుపతి గాంధీ రోడ్ లోనీ విజయవాడ నారాయణ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత అవగాహ న సదస్సు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన సదస్సు ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమవుతుందని, అవగాహన సదస్సులో చరిత్ర కు సంబంధించి సీనియర్ ఫ్యాకల్టీ ఉమామహేశ్వరరావు, కరెంట్ అఫైర్స్ పై బిక్షపతి అవగాహన కల్పించనున్నారు. కావున గ్రూప్స్ పరీక్షలకు శిక్షణ విద్యార్థులు ఈ అవగాహన సదస్సుకు హాజరై తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు 733 7292177 సంప్రదించాలన్నారు.

## ఎల్జీ పాలిమర్స్ను శ్రీ సిటి నిషేధించాలి : చింతామోహన్

**తిరుపతి ప్రెస్ క్లబ్ మేజర్ న్యూస్**

విశాఖలోని యాల్ జీ పలిమర్స్ కెమికల్ కంపేని విష వాయువల వలన అనేకమాంది మృతి చెందార ని అలాంటి కంపెనీని శ్రీ సిటీలోకి తీసుకురావడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని మాజీ ఎంపీ చింతామోహన్ పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ ఎంపీ చింతామోహన్ మాట్లాడారు. తిరుపతి జిల్లా శ్రీసిటీ లో యల్ జీ పలిమర్స్ కెమికల్ కంపేని పెట్టాలని నిర్ణయం తీసుకోవడాన్ని తాము వ్యతిరేకిస్తున్నమాని చెప్పారు. ఈ కంపెనీ విషవాయువల వలన అక్కడ అనేక మంది మృతి చెందరాని గుర్తు చేశారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తరుపున వేతిరేకిస్తున్నము అని అన్నారు. భారత రాజ్యాంగంలో ప్రతీక స్వేచ్ఛ ఉందని కానీ సీఎం జగన్ కొన్ని పత్రికలను చద్ధవదు కొన్ని టీవీ చానల్స్ ను చూడవద్దు అని చెప్పడం సరి కాదు అని అన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి సీఎం కావడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. తిరుపతి జిల్లాకు సంబంధించి ఇవియం దొంగ ఓట్లు గురించి మిసన్లు ఎక్కడో పాపనాయుడు పేట వద్ద పెట్టడం మంచిది కాదని అన్నారు.
ఈ విలేకర్ల సమావేశంలో మించలా తేజోవతి,శాంతి,గోపి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కాణిపాకం గణనాధుని సేవలో చిత్తూరు జిల్లా పరిషత్ ఛైర్మెన్ శ్రీనివాసులు



**ఐరాల,(మేజర్ న్యూస్)**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారిని చిత్తూరు జిల్లా జిల్లా పరిషత్ ఛైర్మెన్ శ్రీనివాసులు (వాసు) కుటుంబ సమేతంగా శనివారం దర్శంచుకున్నారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి, అర్చకులు,వేదపండితులు,అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. తరువాత వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అశ్వరచన మండపంలో వారికి వెడపండితులచే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఎ ఈఓ విద్యాసాగర్ రెడ్డి చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేషవస్త్రాలు, అందనేశారు. ఈకార్యక్రమంలో చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య, ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి,టెంపుల్ ఇన్ స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### కాణిపాకం గణనాధుని సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

**ఐరాల,(మేజర్ న్యూస్)**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారిని కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం. రాజేంద్ర కుటుంబ సమేతంగా శనివారం దర్శంచుకున్నారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి, అర్చకులు,వేదపండితులు,అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. తరువాత వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అశ్వరచన మండపంలో వారికి వెడపండితులచే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఎ ఈఓ విద్యాసాగర్ రెడ్డి చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేషవస్త్రాలు, అందనేశారు.ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ రమేష్ పి.చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సొమ్ము కాజేయడమే కాంగ్రెస్ పార్టీ నైజం

### చిత్తూరు జిల్లా భాజపా అధ్యక్షులు జగదీశ్వర నాయుడు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్**



అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్కు ప్రజల సొమ్మును ఎలా లాక్కోవా లో, దోచుకోవాలో మాత్రమే తెలుసునని బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు అన్నారు. శనివారం నగరం లోని స్థానిక గాంధీ విగ్రహం వద్ద జిల్లా అధ్యక్షుడు జగదీశ్వ ర నాయుడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా జగదీశ్వర నాయు డు మాట్లాడుతూ శుక్ర వారం ఆదాయపన్ను శాఖ దాడుల్లో జార?ండ్కు చెందిన కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ ధీరజ్ సాహు నివాసంలో రూ.300 కోట్లు రికవరీ కావడమే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందరేశ్వరి ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా భాజపా అధ్యక్షు లు జగదీశ్వర నాయుడు అధ్యక్షతన రాష్ట్ర,జిల్లా,వివిధ మండల భాజపా శ్రేణులతో కలిసి, ప్రజల డబ్బులను దోచుకున్న కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా గాంధీ విగ్రహం వద్ద జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యన్.పి.వెంకటేశ్వర చౌదరి, దుర్గా రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బ్రంహానందరెడ్డి, చంద్రమోహన్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి చిట్టిబాబు,యస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బాబు,ఓబీసీ జోనల్ ఇన్చార్జి గురు గణేష్, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు రెహమాన్,నాయకులు రాజేంద్రన్,ఓబీసీసుధా కర్, మోహన్ నాయుడు,సురేష్,షణ్ముగం, రామభద్ర,నరసింహులు నాయుడు, విజయలక్ష్మి, అనిల్ శర్మ,మురళి,కుమార్, మునీంద్రాచారి, శ్రీనివాస్,ఈశాగణేష్, రవికుమార్, జయశంకర్,ఎ.శ్రీనివాసన్,సూరి,శివ,లోకనాధం,చరణ్,జయవేలు, నిత్యానంద,రవి, బాలాజి, మధు, తన్నీరు రవి,ఆరుముగం, జ్యోతి బాబు, శేఖర్, ప్రసాద్,మునిరాజ్,దాము, సహదేవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల వనజ ఆధ్వర్యంలో 50 మంది జనసేన లోకి చేరిక

**తిరుపతి, మేజర్ న్యూస్ :**



పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండలం పూలవాని కండ్రికకు చెందిన సుమారు 50 మంది జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆకుల వనజ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. శనివారం పూలవాని కండ్రిగ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకురాలు పుష్ప నేతృత్వంలో ఆ పార్టీ రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ ఆకుల వనజ సమక్షంలో 50 మందికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆకుల వనజ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం జనసేన పార్టీ కలయికతో అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో కష్టపడే పని చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లాగా పని చేయాలని డాక్టర్ ఆకుల వనజ పిలుపునిచ్చారు.

## తిరుపతి జిల్లాలో తుఫాను భాధిత చేనేతలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.

**తిరుపతి,మేజర్ న్యూస్.**



తిరుపతిజిల్లా,సూళ్లూరుపేట నియోజకవర్గం, తడ మండలం లోని అండగుండల గ్రామంలో దేవాంగ, చేనేత నాయకులు పర్యటించి మీచౌంగ్ తుఫాన్ భాదిత చేనేతలను కలసి,వారి ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. వ్యవసాయం తరువాత అతి పెద్ద కుటీర పరిశ్రమ ఐన చేనేత ఇప్పటికే అంపశయ్యపై ఉందని,గోరుచుట్టుపై రోకటి పోటులా ఇప్పుడు తుఫాన్ ప్రభావం చూపిందని అన్నారు.జిల్లా లోని వెంకటగిరి, శ్రీకాళహస్తి,సత్యవేడు, గూడూరు,చంద్రగిరి నియోజకవర్గాలతో పాటుగా పుత్తూరు లోని చేనేత మగ్గాలపై ఉన్న నూలు,పట్టు,జరీ లాంటి ముడిసరకులు,తేమ చేత పాడయిపో యిందని, నాణ్యత కోల్పోయినదని వారు తెలిపారు.గుంతల్లో నీరు చేరడంతో కొన్ని పని ముట్లు దెబ్బతిన్నదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సంబందిత అధికారులచే క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి,నష్ట పోయిన చేనేతలకు తగు నష్ట పరిహారం వెంటనే ఇప్పించి చేనేతలను ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ దేవాంగ సాధికార సమితి కన్వీనర్ మరియు రాష్ట్ర దేవాంగ సంఘం కార్యవర్గ సభ్యులు శివశంకర నాప మునిరాజా,అసోసియేట్ సభ్యులు సీతా చెంచుక్రిష్ణ,ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి,టీడీపీ నాయకురాలు బుద్ది విజయలక్ష్మి,సంయుక్త కార్యదర్శి బండారు శారద,గద్దగుంట రమేష్,అండగుండల గ్రామ దేవాంగ చేనేత పెద్దలు గుత్తి వేణుగోపాల్,ఉప సర్పంచ్ భర్త వెలుగోటి దేవేంద్ర ప్రసాద్,తుఫాన్ భాదిత చేనేతలు,మన్ని వెంకటేశ్వర్లు,పేరిశెట్ల శ్రీనివాసులు,చలపతి,మురళి,పాపయ్య,షణ్ముగం,శ్రీనివాసులు,సుబ్రహ్మణ్యం,వెంకటేశ్వర్లు,వాస ం,రమేష్,రాము,రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం సందర్భంగా ఆకాశ దీపం

**- శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :**



శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా సాయంత్రం ఉంజల సేవ మండపం వద్ద ఆకాశ దీపాన్ని వెలిగించారు, ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు డిప్యూటీ ఈవో వెంకటసుబ్బయ్య ,టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ దేవస్థాన పాలక మండలి సభ్యులు పసాల సుమతీ,ప్రత్యేక ఆహ్వాన సభ్యులు జూలకంటి సుబ్బారావు ఆలయ అధికారులు వేద పండితులు అర్ధగిరి, అర్చకులు చందు శర్మ దేవస్థానం సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు .

## గర్భిణీ స్త్రీలు ఆసుపత్రులలోనే కాన్పు చేసుకోవాలి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**



గర్భిణీ స్త్రీలు ఆసుపత్రులలోనే కాన్పులు చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ దినేష్ నాయక్ తెలిపారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆసుపత్రులలో కాన్పులు చేసుకోవాలని కోరారు. గర్భవతుల కోసం ప్రభుత్వం జననీ శిశు సురక్ష, జనని సురక్ష యోజన, డాక్టర్ వైఎస్సార్ ఆసరా, ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. అలాగే ఆసుపత్రులకు వెళ్లేందుకు, అక్కడి నుండి ఇళ్లకు చేరేందుకు తల్లీ బిడ్డ ఎక్స్ప్రెస్, వై.యస్.ఆర్.సంపూర్ణ ఆరోగ్య పోషణ వంటి పథకాలను ప్రవేశ పెట్టిందని అన్నారు. పౌష్టికాహార ప్రాధాన్యతపై, రక్తహీనతను ఎలా అరికట్టాలి, ఆసుపత్రి కాన్పు అవశ్యకతపై అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డలకు వెంటనే తల్లులు ముర్రు పాలు త్రాగించాలన్నారు. అనంతరం ప్రతి గర్భవతికి గుండెపరీక్ష, బీపీ, షుగర్, ఉదర పరీక్షలు, రక్తపరీక్షలు, యూరిన్ పరీక్షలు వంటి ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సీ హెచ్ ఓ, ఎం ఎల్ హెచ్ పీ లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కక్షిదారుల జీవితాల్లో వెలుగునింపాలి

**పలమనేరు మేజర్ న్యూస్**



లోక్అధాలత్ నందు పలు కేసులకు సంబంధించిన కక్షిదారుల జీవితాల్లో వెలుగునింపడమే లక్ష్యం గా ఎక్కువ స్థాయిలో కేసులను పరిష్కరించేందుకు అందరూ తొడ్పాటున్లు ఇవ్వాలని సీనియర్ సివిల్ జడ్జ్ పి. శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ కోర్టు జడ్జ కార్తిక్ లు వ్యాఖ్యానించారు. ఆమేరకు పట్టణంలోని సీనియర్ సివిల్ కోర్టు నందు విలేకరుల సమావేశంలో జడ్జు మాట్లాడుతూ.... దేశవ్యాప్తంగా నేషనల్ లోక్అధాలత్ భారీస్థాయిలో జరిగిందన్నారు. మూడుకోట్లకు పైగా కేసులు వుండేవని వాటిని పూర్తిచేయాలంటే ఎక్కువరోజులు పడుతుండడంతో లోక్అధాలత్ ద్వారా త్వరితిగతిన కేసులను పరిష్కరిస్తున్నామన్నారు. ఇందులో ఒకరు ఓడిపోవడం, మరొకరు గెలవడం లాంటివి జరగవన్నారు. ఇరుపార్టీల కక్షిదారులు రాజీతో గెలుపొందుతారన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో వున్న క్రిమినల్ కేసుల్లో, కాంపౌండ్ కేసులు, చెక్బౌన్స్ కేసులు, వరకట్నం కేసులు లాంటివి కూడా పరిష్కారమార్గానికికేసులు సైతం పరిష్కరిస్తున్నామ న్నారు. అన్నిరకాల కేసులు, చూపుతున్నామన్నారు. లోక్ధాలత్లో జడ్జ్మెంట్ అవార్డు వల్ల అపీల్కు వెళ్ళే అవకాశం వుండదన్నారు. రాజీమార్గమే రాజమార్గంగా బావించి న్యాయవాధులు, పోలీసులు, కక్షిదారులతో సమన్వయంతో కేసుల పరిష్కారానికి త మవంతు కృషి చేయాలని వారు తెలిపారు. కాగా శనివారం జరిగిన లోక్అధాలత్లో నగదులావా దేవీలు, చెక్ బౌన్స్, విడాకులు, మెయింట్ నెస్, బ్యాంకురుణాలు, ఎక్సైజ్ కేసులు, బిఎస్ఎన్ఎల్ కేసులతో మొత్తం మీద 122 కేసులు పరిష్కారమయ్యాయని వీటికిసంబంధించిన నగదు 76,6900 రూపాయలు గా చేరిందని తెలిపారు

## రాజకీయాలకు టీటీడీని వేదికగా మార్చకండి

### అలిపిరిలో శ్రీవారికి మొక్కుతూ నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నేతలు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



ప్రపంచంలోనే ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానముల ను రాజకీయాలకు వేదికగా మార్చవద్దని బిఆర్ఎస్ రాష్ట్రనాయ కులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్విజ్ఞప్తి చేశారు. శనివారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి అలిపిరి వద్ద చేతులెత్తి మొక్కుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తిరుమలలో అన్నప్రసాదం, స్వామి దర్శనం పట్ల, సిబ్బంది తీరును లోటుపాట్లను సోషల్ మీడియాను వేదికగా చేసుకుని ప్రసారం చేస్తున్న కొంతమంది రాజకీయపార్టీల, నాయకుల తీరు శ్రీవారి భక్తుల మనో భావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయన్నారు. ఎక్కడైనా సంస్థలలో చిన్న చిన్న పొరపాట్లు ఉండటం సహజం, దానిని నివృత్తి మార్గాలను వెతకలేగాని, సోషల్ మీడియా ను వేదికగా చేసుకొని దుష్ప్రచారం తగదన్నారు. దేవస్థానం పరిపాలన భవనంలోగాని ఫిర్యాదు చేయవచ్చని, దీనిపై కూడా అధికారులు స్పందించకపోతే ప్రభుత్వదృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని తెలియజేశారు.

# మంత్రి వివేక్‌కి ఘన స్వాగతం



తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం పలుకుతున్న దళిత, గిరిజన సంఘాల నాయకులు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామికి గిరిజన దళిత సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనార్థం శనివారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న తెలంగాణ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామికి గిరిజన బంజారా రాష్ట్ర అధ్యక్షులు మూడే హరి చౌహాన్ నాయక్, రాష్ట్ర దళిత సంఘం నాయకులు మల్లారపు మధు ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరి చౌహాన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గిరిజనులు, దళితులకు అన్ని విధాలుగా వారి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్య, వైద్యం, క్రీడ రంగాలలో ఉద్యోగాలు భర్తీ చేయాలని, నిరుద్యోగ సమస్య లేకుండా వెనుకబడిన కులాలకు ఉపాధి తో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వారి విజ్ఞప్తులను సానుకూలంగా విని గిరిజన దళితులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి వివేక్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారికి మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమల బయలుదేరి వెళ్లారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజు గౌడ్, సోమశేఖర్, వినోద్ కుమార్, రాజు నాయక్, రాజశేఖర్, నాగేంద్ర, సౌందర్య నాయక్, రాజా నాయక్, నాగరాజు నాయక్, దళిత గిరిజన సంఘాల నాయకులు మంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# నియోజకవర్గం అభివృద్దే ఎమ్మెల్యే గెలుపు

## - పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్

**రేణిగుంట, మేజర్ న్యూస్:**



రేణిగుంట పంచాయతి పరిధిలోని మూడవ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద్భంగా సర్పంచ్ నగేష్ మట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న మన రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు జగనన్న అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. అలాగే గత ప్రభుత్వ వైఫల్యాలను జగనన్న ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి నేరుగా తీసుకుని లేందుకే ఈ కార్యక్రమాని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సీఎం జగన్ రావాలి, నియోజకవర్గంలో మళ్ళీ బియ్యపు మధు సుధన్ రెడ్డి గెలిపించుకొని ప్రజా పాలనను కొనసాగించాలని కోరారు.అనంతరం పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం జగన్ చేస్తున్న ఈ కార్యక్రమం పేద ప్రజలకూ ఎంతగానో ఉపయోగపడతాదని తెలిపారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ వాలంటీర్లను తీసుకొని వచ్చి ప్రజల వద్దకి పాలన చేసిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే చెందుతుందని పేర్కొన్నారు.పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించే డిజిటల్ బోర్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుజాత, వైఎస్ఆర్సిపి ముస్లిం మైనారిటీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ రసూల్, మండల కోఆప్షన్ సభ్యులు అసాన్ సాహెబ్, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పల్లికొండేశ్వర స్వామి వారి సేవలో దేవదాయశాఖ, తిరుపతి జాయింట్ కమీషనరు మూర్తి



**పుత్తూరు, మేజర్ న్యూస్:**

సురుటపల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి దేవస్థానమును దేవదాయశాఖ, తిరుపతి జాయింట్ కమీషనరు మూర్తి సందర్శించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాది కారి రామచంద్రా రెడ్డి, పాలకమండలి సభ్యులు సురేష్, ప్రత్యేక ఆహ్వానితులు రాదాకృష్ణా రెడ్డి అర్చకులతో కలిసి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాటు చేయడం చేశారు. దర్శనం అనంతరం ఆలయ ప్రదోష మండపం నందు ఆలయ అర్చకులతో వేదమంత్రాలు నడుమ ఆశీర్వదించి స్వామి వారి తీర్థప్రసాదములను మరియు స్వామివారి ఫోటో మెమొంటోను జాయింట్ కమీషనరు మూర్తికి అందించడం జరిగినది. దర్శనం అనంతరం జాయింట్ కమీషనరు మాట్లాడుతూ నిత్య అన్నదానం చాలా బాగుంది అని ఆలయం లోపల హుండీల నిర్వహణ మరియు దక్షిణ ద్వారం గురించి మరియు ఆలయ అభివృద్ధి సంభందించి పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ప్రారంభమైన 42 వ

# ఏపీ రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ -2023 పోటీలు

## - హాజరైన నైనారు శ్రీనివాసులు

## - జిల్లాల వారీగా విజేతలకు బహుమతుల ప్రధానం

**తిరుపతి మేజర్ న్యూస్ :**



స్థానిక ఎస్వీ యూనివర్సిటీ క్రీడా మైదానంలో శని ఆది సోమ మూడు రోజులపాటు 42వ ఏపీ రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-2023 పోటీలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 30 ఏళ్ల పైబడి 100 సంవత్సరాలలో లోబడి ఉన్న క్రీడాకారులు 13 జిల్లాల నుంచి దాదాపు వెయ్యి మంది క్రీడాకారులు హాజరయ్యారు. మూడు రోజులు పాటు జరిగే ఈ క్రీడా పోటీల్లో వారికి కేటాయించిన క్రీడల్లో పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మూడు విభాగాల్లో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఏపీ రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ నై నారు శ్రీనివాసులు హాజరయ్యారు. మొదటి రోజు క్రీడాకారులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల ఉద్దేశించి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ వయసులో కూడా క్రీడాకారులు క్రీడా పోటీల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా ఆటల పోటీల్లో క్రీడాకారులు పాల్గొనడం వలన వారి శారీరిక దృఢత్వం పెరగడంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మొదటి రోజు ప్రతిబి చూపిన క్రీడాకారులకు బంగారు వెండి రాగి మెడల్స్ ను ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా నేడు రేపు జరగనున్న క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు బహుమతులు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో అధికారులు మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆర్గనైజర్ రామచంద్రయ్య కిషోర్ కిరణ్ కుమార్ రెడ్డి క్రీడాకారులు అభిమానులు యువతీ యువకులు వయోవృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో

# వైసీపీ ప్రభుత్వం 11 వేలు దొంగ ఓట్లు చేర్పులు

## - తెలుగుదేశం నేత బొజ్జల సుధీర్ రెడ్డి




**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దొంగ ఓట్ల చేర్పులు, టీడీపీ సానుభూతి పరులు ఓట్లు తొలగింపుపై శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బూత్ నాయకులు గత 30 రోజులు నుంచి ఓటర్ వెరిఫికేషన్ మొదలు పెట్టడం జరిగింది, ఈ వెరిఫికేషన్ ద్వారా తెలుసుకున్న వాస్తవాలు ఏందంటే ఈ వైసీపీ ప్రభుత్వం ప్రజల ఆదరణ కోల్పోయింది కాబట్టి వారు అడ్డదారులు తొక్కి దొంగ ఓట్లు చేర్పించడం టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించడం చనిపోయిన ఓట్లు తొలగించకపోవడం ఇలాంటివి చేస్తూ దాదాపు నియోజకవర్గంలో 11 వేల దొంగ ఓట్లను చేర్చడంలో ఈ వైసీపీ ప్రభుత్వం ఈ ఎమ్మెల్యే నిమగ్నమై అధికారులు సహకారంతో ఈ పనులు చేపిస్తున్నారు,ఈ దొంగ ఓట్ల వ్యవహారంపై ఆర్డీవో , కలెక్టర్ కి ఫిర్యాదు చేసాం, అయినా పట్టని అధికారులు ఇంతవరకు చనిపోయిన ఓట్లను సైతం తొలగించకపోవడం బాధాకరం వాటర్ జాబితాను పక్కాగా వెరిఫికేషన్ చేయకపోతే భారీ ధర్నా చేయాల్సి వస్తుందని దీనిపై న్యాయ పోరాటం చేస్తామని దీనికి బాధ్యులైన అధికారులను న్యాయపరంగా వారిని కోర్టు ముందు నిలబెడుతాం అని హెచ్చరించరు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముస్లిం,మైనారిటీలకు

# అండగా వైసీపీ ప్రభుత్వం

## - ఎమ్మెల్యే ఎన్.వెంకటే గౌడ

**పలమనేరు, మేజర్ న్యూస్:**

ముస్లిం మైనార్టీలకు అండగా వైసిపి ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే ఎన్.వెంకటే గౌడ పేర్కొన్నారు. శనివారం పలమనేరు పట్టనానికి సంబంధించిన ముస్లిం మతపెద్దల అభ్యర్థన మేరకు పట్టణంలోని 6 మసీదు స్థలాల పట్టాలు , ఇందిరమ్మ కాలనీలో ఈద్గా కోసం స్థలం మరియు కబరస్థాన్(స్మశాన వాటిక స్థలంలకు సంబంధించి పట్టాల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో చర్చించి ప్రభుత్వం ద్వారా మంజూరుచేపించినా పట్టాలను ఆయా మసీదు పెద్దలకు పట్టాలను అందజేశారు.పట్టాలు అందజేసిన వాటిలో గంటావూరు తఖ్వా మసీదు కు,వైస్సార్ నగర్ అబూబకర్ మసీదు కు,ఉస్మాన్ బిన్ రబ్బా మసీదు కు,బిలాల్ బిన్ రబ్బా మసీదుకు, మస్జిద్-ఏ-అయిషా (మస్జిద్ మరియు మదరసా) కు, ఇందిరమ్మ కాలనీ లో ఈద్గా కోసం స్థలం మరియు స్మశాన వాటికకు స్థలము తో పట్టా లు, గడ్డూరు పంచాయతీలో నూర్ మసీదు కు పట్టాలు మంజూరు చేసిన వాటిలో ఉన్నాయి.అందులో భాగంగా ఎన్నో ఏళ్ళుగా తీరని సమస్యగా ఉన్న ఈ పట్టాల సమస్యను పరిష్కరించినందుకు గాను ముస్లిం సోదరులు ఎమ్మెల్యేను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్ తో పాటు ముస్లిం కౌన్సిలర్లు, ముస్లిం మతపెద్ద లు, ముస్లిం మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.